# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.27.09.2018.**

## <u>రాత్రి సమయాల్లో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే పాత నేరస్థుడు అరెస్ట్</u>

***అతని వద్ద నుండి నాలుగు కేసులలో రూ.5.75 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాల నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు దొంగతనాల నియంత్రణ చర్యలో భాగంగా గస్తీని ముమ్మరం చేయడం జరిగింది. ముఖ్యంగా అంతర్‌జిల్లా, అంతర్‌రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై మరియు ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయడం ద్వారా నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు **<u>రూ.5.75 లక్షల విలువైన 18.5 కాసుల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

ఈ నేపథ్యంలో ది.27.09.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధి, ఈడ్పుగల్లు సెంటర్ బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా నిలబడి ఉన్న పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు విజయవాడ నగరంలోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 నేరాలను రాత్రి సమయంలో తిరుగుతూ తాళాలు వేసిన ఇళ్ళను నిసితంగా పరిశీలించి ఎవరికీ అనుమానం రాకుండా తాళాలు పగల కొట్టి దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు **<u>రూ.5.75 లక్షల విలువైన 18.5 కాసుల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

**<u>నేరానికి పాల్పడిన నిందితుడి వివరాలు:</u>**

1) విజయవాడ, కంకిపాడు, ఈడ్పుగల్లుకు చెందిన లావేటి విమల్ కుమార్ అలియాస్ పండు(24) పాత నేరస్థుడు ప్రస్తుతం చెన్నై, గోల్డెన్ బీచ్ సమీపంలో ఉంటున్నాడు.

విచారణలో…పై నిందితుడు పాత నేరస్థుడు ప్రస్తుతం చెన్నై, గోల్డెన్ బీచ్ సమీపంలో ఉంటున్నాడు. సుమారు 6 సంవత్సరాల క్రితం ఈడ్పుగల్లులో నివాసం ఉంటూ పనుల నిమిత్తం తన తల్లి దండ్రులతో కలసి చెన్నై వెళ్ళి అక్కడ స్థిరపడినాడు. అప్పుడప్పుడు విజయవాడ వచ్చి తను పుట్టి పెరిగిన ఈడ్పుగల్లు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో దొంగతనాలు చేసి తిరిగి చెన్నై వెళ్ళిపోయేవాడు. ఈ క్రమంలో విజయవాడ సిసిఎస్ పోలీస్‌వారు నిందితుడిని అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగింది. నిందితుడు 5 నెలల క్రితం దొంగతనం కేసులలో అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి బైయిల్‌పై బయటకు వచ్చి తన నేరప్రవృత్తిని మానక మరలా దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

ఈ క్రమంలో నిందితుడు కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.23.07.2018వ తేది రాత్రి సమయంలో ఈడ్పుగల్లు గ్రామం, గాంధీనగర్‌లోని ఒక ఇంటికి వేసిన తాళాలను పగలకొట్టి దొంగతనం చేయడం జరిగింది.

ది.14.08.2018వ తేది రాత్రి సమయంలో ఈడ్పుగల్లు గ్రామం, గాంధీ బొమ్మ సమీపంలో తాళాలు వేసిన ఇంటి తాళాలు పగలకొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నించాడు.

ది.17.08.2018వ తేది కంకిపాడు మండలం, కొలవెన్ను గ్రామంలో రాత్రి సమయంలో ఒక ఇంటి తాళాం పగలకొట్టి దొంగతనం చేయడం జరిగింది.

ది.05.09.2018వ తేది రాత్రి సమయంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోశాల గ్రామంలోని ఒక ఇంటి తలుపులు దగ్గరకు వేసి ఉండటం గమనించి తలుపులు తెరచి ఇంటిలోనికి ప్రవేసించి ఇంటిలో దొంగతనానికి పాల్పడటం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు, పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్థుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసి వారికి అందిన పక్కా సమాచారం మేరకు ది.27.09.2018న, కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధి, ఈడ్పుగల్లు సెంటర్ బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న పై నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంది నాలుగు కేసులలో **<u>సుమారు రూ.5.75 లక్షల విలువైన 18.5 కాసుల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--